


ఏంపులు తిరిగి—ఒయ్యారంగా.,

ఊపుతు విసరుతు—తోడేస్తూంటే—''

భార్యనుద్దేశించి హుషారుగా పాడుకుంటూ పెరట్లోకి అడుగెట్టాడు మన్మథరావు.

తోడుతున్న,చేదనాపి,భర్త ముఖంలోకి చిలిపిగా చూచింది శశి—'కానియ్—నీపని కానియ్. మళ్లానాకవతల వేళమించిపోతూంది.'' స్నానానికి నీళ్లు తొరపమని తొందర చేశాడు. మన్మధరావు

చీరకొంగు నడుము చుట్టూ బిగించి, భర్తకు నీళ్లు తోరపటంలో నిమగ్నురాలైంది శశి.. హఠాత్తుగా 'జడ' దొరక పుచ్చుకుని చిలిపిగా ఊరిచేశాడు మన్మధరావు.

'అబ్బ!...ఏమిటండీ ఉదయాన్నే ఈ ఆటలు! రోజారోజుకీ మరీచిన్న పిల్లలై పోతున్నారు...వద లండీ, ఎవరేనాచూస్తే......

నీతోఆడుకోపోతే,ఇంకెవరితోఆడుకుంటాను!

'అయితే చెప్పనా? ఇంకొన్నాళ్ళల్లో ఓచిన్న బుజ్జిగాడితో ఆడుకో బోతున్నారు.''...సిగ్గు పడుతూనే ఇన్ఫర్మేషన్ ఇచ్చేసింది శశి.

తను, నడుమ, అమ్మదరంగా, అందుకే తన నడుంచుట్టూ చేతులు పోనిచ్చి దగ్గరకులాక్కుని, పెదాలపైాద ముద్దు పెట్టుకున్నాడు......

ఇంతలో శశీ, అని లోపలినుంచి పిలుపు వినిపించడంతోటే—వస్తున్నానత్తయ్యా, అని భర్త చేతుల్లోనుంచి విడిపించుకుని లోనికి పరు గెత్తింది.

మన్మధరావేదో ఆలోచిస్తూ నూతిగట్టు మీాద కూర్చున్నాడు. ఉన్నట్టుండి అతని ఆలో చనలు గతించిన తనచరిత్ర మీాదకు మళ్లాయి.

• • •

తను మద్రాసులో ఇంటరు చదువుతున్న రోజులవి. అప్పుడే తనకు వేణుతో పరిచయం అయింది.!వేణు చాలా మంచివాడు. తనంటే ప్రాణం పెట్టేవాడు. అప్పట్లో ఆ మద్రాసులో తనకున్న ఆప్త బంధువు తనొక్కడే. అతనూ తనలా పైప్రాంతాల్నించి హాస్టల్లోఉంటూచదువు కొంటున్నవాడే. అయితే ఇక్కడున్న విచిత్ర మంతా యేమిటంటే, ఒకరినిగూర్చి ఇంకొకరికి

బాగా తెలియకపోవటం తను ఏమాత్రం అతనికి తనకిమల్లే తల్లిదండ్రులు, ఓచెల్లెలూ ఉన్నారని చూచాయగా విన్నాను.వేణుమాత్రం తన్నుగూర్చితెలిసికోవటానికెప్పుడూ ప్రయత్నించి నట్టు లేదు.—తనకి జ్ఞాపకం ఉన్నంతవరకూ!.

ఒక్కొక్కరి వ్యక్తిగత జీవితాలు తల్చుకుంటే ఆశ్చర్యమూ, అసహ్యమూ కూడా కలుగుతాయి. ఒక్కొక్కప్పుడు ..భగవంతుడు జీవితాన్నిఏక్కడా నికేవిధంగా నడిపిస్తాడో—అన్నది, ఊహాతీత మైనది. అసలు సృషి లోనున్న మహిమేఇది!దీన్ని జయించి, ఇకపరవాలేదు అనుకోవటం, కైలా సం వెళ్లి పరమేశ్వరుణ్ణిదర్శించి వచ్చాం! అనుకోవటంలాంటిది.

అసలు కక్ష అనేది ఎప్పుడు ఎలాంటి పరి స్థితులలో ఉత్పన్నం అవుతుందో ఊహించలేం ఇది ఎంతమాత్రం సత్యదూరంకాదు. దీనికి సగం కారణం కోపమే! కోపాన్ని అదుపులో పెట్టుకోవటానికికూడా ఎంతో ఇంద్రియనిగ్ర హం ఉండాలి!ఇది కేవలం లాకాయ్, లూకాయ్

కబుర్లు కావు! ఈ విషయం తనజీవితంలో చాలా సందర్భాల్లో ఋజువయింది!

పరీక్షలయిపోయాయ్! సెలవల్లో ఏ గూటి కాకాకి అన్నట్లు ఎవరివూర్లకువాళ్లు వెళ్లిపోయారు. కొన్నాళ్లకి పరీక్షాఫలితాలు తెలిశాయి. ఉత్తీర్ణులైనవారిలో మన్మధరావు కళాశాల కంతటికీ మొట్టమొదటివాడుగా పేర్కొనబడ్డాడు. వేణు మామూలుగా 'ప్యాస్' అనిపించుకున్నాడంతే!

అది మొదలు ఆ ప్రాణమిత్రులిద్దరికీమధ్య చాలా ఎడం ఏర్పడిపోయింది. అయితే మన్మధరావుకి తను అధికుడననీ, తెలివైనవాడననీ గర్వంఏమాత్రం, లేనేలేదు.

మళ్లీ కాలేజీలు తెరిచారు. మన్మధరావూ, వేణూ కూడా అగ్రికల్చర్ కోర్సులో జాయిన్ అయ్యారు. ఆరునెలలు గడిచాయి. ఈఆరునెలల్లో తను వేణులోచాలా మార్పును గమనించాడు.

ఒకనాటి సాయంకాలం మన్మధరావు కాఫీ తాగుతున్నాడు మెయిన్‌రోడ్డులో ఉన్న ఓ హోటల్లో. కిటికీలోంచి రోడ్డుమీద వెళ్లే జనాన్నీ, వచ్చేపొయ్యేకార్లనీ చూస్తూ ఏదోఆలోచిస్తున్నాడు. ఎదురుగా పేవ్—మెంటుమీద ఒకతను ఓ ఆకతాయిని గుంజీలు తీయిస్తున్నాడు. అల్లరిచేసిందుకు కాబోలు...ఆ ప్రక్కనించే గంట గణగణవాయించుకుంటూ చంకలో బ్యాగుతో 'పీచుమిఠాయివాలా' పోతున్నాడు. మరోవైపునించి జంటలు జంటలుగా చిరునవ్వులు చిందిస్తూ పోతున్నారు యువతీయువకులు.......

ఇంతలో లుడుంగిన వచ్చాడొకమిత్రుడు. ఇటూ, అటూ కలియచూసి, ఎక్కడాసీటుఖాళీలేకపోవటంతో తిరిగి పోబోయాడు—

'సత్యం'!— పిల్చాడు మన్మధరావు. కొద్దిగా జరిగిచోటుయిస్తూ. వచ్చిమన్మధరావుప్రక్కనె కూర్చున్నాడతను. మర్యాదగా ఉండదని మళ్లీరెండ కప్పులకాఫీకి ఆర్డరిచ్చి హూటల్బోకి దిగాడు మన్మధరావు.

'ఏమోయ్ సత్యం, వేణుగోపాల్ ఎలాడ్జిలో ఉంటున్నాడో నీకేమైనా తెలుసా?'

''ఇంకా లాడ్జి ఏమిటయ్యా, అతని తల్లిదండ్రులీవూరొచ్చి మూడునెలలు కావస్తుంటే అతనిచెల్లెలుకూడా మొన్నింటర్‌లో జాయిన్నైంది. అరె నీ కింకా తెలీదన్నమాట'' విస్తుపోయాడు సత్యం.

ఆ మిత్రులిద్దరూ కాఫీ త్రాగటం ముగించి, బయటపడ్డారు. సత్యం తనకవతల ఏదో అర్జంటు పనిఉందనీ, మరోలా అనుకోవద్దనీ బ్రతిమాలి, సెలవు పుచ్చుకొని వెళ్లిపోయాడు. మన్మధరావు తిరిగి ఆలోచనల్లో పడ్డాడు. వేణుని గూర్చి తలపోస్తూ పేవ్‌మెంటు మీద మెల్లిగా నడుస్తున్నాడు—అయితే వేణు తల్లిదండ్రులు వచ్చేశారన్నమాట! మరి తనతో రోజుకీ ఎందుకిట్లా అయిపోతున్నాడు వేణు? ఒకప్పుడు తనంటే ప్రాణమిచ్చే వేణు ఇప్పుడు తన గాలి సోకేసరికి ప్రక్కకి తప్పుకొంటున్నాడు. కారణం—? తెలీదు. అసలేతెలీదు!! బహుశా వేణుకే తెలిదేమో!... అయినా వేణునే కనుక్కోవాలి! తిరిగి, తిరిగి రాత్రి 8గం.లకి తనరూము చేరుకున్నాడు. ఆలోచనలతో బుర్రవేడెక్కింది. ఆ రాత్రి 12 గంటలదాకా నిద్రాదేవి కటాక్షించలేదు.

చూస్తుండగానే మరో నాలుగునెలలు గడిచిపోయాయి. కాలేజీ వార్షికోత్సవాలు ప్రారంభమయ్యాయి. ఆ సందర్భంలో మన్మధరావు పూర్తి బాధ్యతవహించాడు. చిన్నపిల్లలకు దీపావళి ఎంతవినోదకరమైనదో ప్రతివిద్యార్థి, విద్యార్థినులకూ ఈ వార్షికోత్సవాలటువంటివి. నిజానికి ప్రతివిద్యార్థి ఈ సమయంలోనే తన ప్రజ్ఞచాటుకోవటానికి ప్రయత్నిస్తాడు........

మన్మధరావంటే ఇంచుమించు కాలేజి విద్యార్థులందరికీ చాలాగౌరవం. కొందరులెక్చరర్లు కూడా తనని పరోక్షంగా మెచ్చుకోవటం అతను విన్నాడు. ప్రతీపనిలోనూ ఉత్సాహం చూపించేవాడు. అతనిగురించి చెప్పవలసిన ఇంకో ముఖ్యవిషయం అతనిఅందం! గొప్ప అందగాడు!! అతని తల్లిదండ్రులతనికాపేరు అతని అందం ముందుగా వూహించిపెట్టారా అనిపిస్తుంది!

మన్మధరావు!—అని అతనిపేరు చెవినిపడగానే ఎంతగర్వంగల అమ్మాయైనా ఓ మారుతలెత్తి నలువైపులా పరికాయించేది! కాలేజీలో ప్రతి అమ్మాయి అతనితో మాట్లాడటానికి ఉబలాటపడేవారంటే ఆశ్చర్యమేమీ లేదు. వీటన్నిటినీ మించినది అతని మంచితనం! అతను నిగర్వి!! వార్షికోత్సవసందర్భంలో జరిగినప్రతిపోటీలోనూ అతను పాల్గొన్నాడు.

అది ఆఖరిరోజు. పోటీలలో గెల్చినవారికి జిల్లాకలెక్టరుగారు తమ స్వహస్తాలతో బహుమతులు పంచిపెడుతున్నారు. మున్ముందుగా—

''నాటకాలలో అత్యుత్తమంగా నటించినందుకు మొదటి బహుమతి యస్. మన్మధరావు'!

లాభం...ఒకటి....అని తమాషాగా లెక్కపెడుతున్నారు తోడివిద్యార్థులు. వినమ్రుడై నమస్కరించి బహుమతులందుకుంటున్నాడు మన్మధరావు.

''పద్యరచన పోటీలో మొదటిబహుమతి—యస్. మన్మధరావు. ఒకక్షణం ఆగి, మళ్లీ—

వ్యాసరచన ప్రథమబహుమతి—యస్.మన్మధరావు'

ప్రేక్షకుల్లోనూ, విద్యార్థుల్లోనూ. హర్షధ్వానాలు చెలరేగాయ్. కొంతమంది లెక్చరర్లు చిరునవ్వులు నవ్వుతూ తమ అభిమాన విద్యార్థి మన్మధరావునుగూర్చి మాట్లాడుకుంటున్నారు.

వేణు ఇంకా అలాగే నిరీక్షిస్తున్నాడు తన బహుమతికోసం. తను ఒకేఒక పోటీలో పాల్గొన్నాడు. అదివాగ్వర్ధనీ సమావేశ పోటీ!

ఇంతలో 'వాగ్వర్ధనీ సమావేశపోటీలో — ప్రథమ బహుమతి — యస్. మన్మధరావు, ద్వితీయ బహుమ — శ్రీ రామకృష్ణారావు

మన్మధరావు బహుమతులందుకుంటూంటే చూడలేక ముఖం ప్రక్కకుతిప్పేసుకున్నాడు వేణు! తనకువస్తుందనుకున్న బహుమతి—కనీసం ద్వితీయ బహుమతైనా దక్కకపోవటంతో ఉక్రోషంతో ఇంటిముఖం పట్టాడు వేణు!

అతనిలో మన్మధరావుమీద అదివరకున్న కారణంలేని 'కసి' ఇప్పుడు పదింతలయింది! అతనిలోకోపం, కసి, ఉడుకుమోతుతనం బాగా పేరుకుపోయాయి. న్యాయంగా దీనికేమనాలి? మాత్సర్యం'—అనిఖచ్చితంగా అనొచ్చు......

వేణుఇల్లుచేరుకునేసరికి తొమ్మిదిన్నరయింది. తల్లిపిలుస్తున్నా వినిపించుకోకుండా విసురుగా తనగదిలోకిపోయితలుపులు దబాలున బిడాయించాడు. దుస్తులుమార్చుకొని మంచంమీద వాలాడు....నిద్రపోవడానికి విశ్వప్రయత్నంచేసి విఫలుడయ్యాడు. అవునుమరి! ఓమూలబుర్రలో ఆలోచనలు దొలిచివేస్తుంటే ఏవ్యక్తికైనా నిద్ర ఎలాపడుతుంది?............

ఆరోజు తనకి జరిగిన పరాభవం జన్మలో మరువలేడు! ప్రైజుమీద ప్రైజువచ్చిందనేసరికి అంతగర్వమా వాడికి? పైగా ఇంతోటిదానికి గొప్పవని చేసినందుకూ వాడినిగమనిస్తున్నానో లేదో అని వక్రచూపులుకూడానూ! ఏం విషపునవ్వులూ వీడూనూ!—ఇలా ఇష్టంవచ్చినట్లాలోచించుక పోతున్నాడు వేణు. అసలిందులో మన్మధరావు చేసిననేరము ఏమిటి? తనమటుకు తను పరుముకు పోతున్నాడంతే!

నిజానికి మనలో ఈ విధమైన కసిగాని ఏర్పడిందంటే, అది మనకర్మ, అవతలివాళ్ళఖర్మ! దీనికెవ్వరూ ఏమీ చెయ్యలేరు.

• • •

అది ఫిబ్రవరి నెలలోని మూడవగురువారం! అటువంటిగురువారాలెన్నో మన్మధరావు జీవితములో టెలిగ్రాపు స్తంభాలకుమల్లేదొర్లిపోయాయి. కానీ ఆ గురువారానికెంతో ప్రత్యేకత ఇచ్చాడతను! ఆరోజేతనకి 'శశిరేఖతో ప రి చ య మైంది!.....

ఆరోజు సాయంత్రం మామూలుగా బీచికి వెళ్ళాడు. అంతకుముందు జీవితంలో జరిగిపోయిన సంఘటనలు ఒక్కొక్కటే జ్ఞాపకానికి రాసాగాయి. అలాక్రమంగా ఆలోచనలు వేణుమీదకు వెళ్ళాయి. చటుక్కున, వాళ్ళవైపులాచూసిలేచినిలబడ్డాడువాచీచూచుకునేసరికి సరిగ్గా ఎనిమిదయింది—ఇంతలో దూరంగానీటి దగ్గరనుంచి కేకవినిపించింది. తక్షణం అటువైపు పరుగెత్తాడు. సుమారు పది పదిహేను గజాల దూరంలో నీటిమీదచీరె ఒకటితేలుతూ కనిపించింది!

విషయం సులువుగా అర్థమయింది అతనికి. వెంటనే ఇటు అటూచూసి, పైమీదిదుస్తులు తీసేసి కేవలంలంగోటా,డ్రాయరుతోనే నీటిలోకి ఉరికాడు. కెరటాలను దాటుకుంటూ పోయి, అతి ప్రయాసమీద ఒడ్డుచేర్చాడు.ఇ

స్త్రీని. ఆమెను భుజాలమీద ఎత్తుకుని, దగ్గర లోనే ఉన్న ఎవ్వరూ కాపురంలేని ఒకసత్రం పరకాయించిచూసి, సమీపంలో ఎవ్వరూలేకపోవ టంతో ఓమారు చూశాడు. ఆ దేహాన్ని. అంతే — దృష్టి మరల్చుకోలేక పోయాడు!

సుమారు పదిహేడు, పద్దెనిమిది సంవత్సరాల యువ్వనవతి ఆమె. కట్టుకున్న చీరె సముద్రుడు తీసుకుపోగా, ఇక బాడీ, పరికిణీ మాత్రమే మిగిలాయి. ఆమెఒంటిమీదఅమాయి కత్వం ఉట్టిపడుతూ ముద్దులొలికే ముఖంఆమెది మతిచలింపజేసే ముగ్ధ సౌందర్యం ఆమెది! జీవితంలో ఎంతోమంది అందగత్తెలను చూశాడు కాని, ఇంతలా మతి చలింపజేసే అందం మన్మథరావు ఎప్పుడూ చూడలేదు.

కనుబొమలు. . .ముక్కు. . .పెదాలు. . . ఇలా ఒక్కొక్క అంగాన్నే కొన్ని నిముషాలపాటు చూస్తూ ఉండిపోయాడు—కొంత సేపటికి తనొక బయలు స్థలంలో ఉన్నాడనే సంగతి జ్ఞప్తికి వచ్చేసరికి మనస్సును తిరిగి అదుపులో పెట్టుకుని, అతికష్టం మీద ఆమె మీంచి, దృష్టి మరలించి, నలువైపులా చూశాడు. దూరంగా అక్కడక్కడ ఒకరిద్దరు కనిపించారు. ఉన్న శక్తినంతా కూడదీసుకుని వాళ్ళనిపిల్చాడు.

వెంటనే ఒకరూ, ఒకరూ పోగయ్యారు. వాళ్ళ సహాయంతో ఆమెను ఒక టాక్సీలోకి చేర వేసి హాస్పిటల్‌కు చేర్చాడు! డాక్టరు ఆమెను పరీక్షించి, చికిత్స ముగించి—"బాగా నీళ్ళు మింగి తెలివి తప్పి పోయిందంతే! ఆమెను కదిలించ కుండా అలాగే పడుకోనివ్వండి. మరొక ముఖ్య విషయం! ఆమెకు తెలివి వచ్చిన సమయంలో దగ్గర ఎవరూ లేకపోతే భయపడే అవకాశముంది. అంచాత దగ్గరుండి, ఆమెను కనిపెట్టి ఉండటం మంచిది!" అనిచెప్పి బయటకు పోయాడు.

ఆరాత్రి తను భోజనం కూడా చెయ్యలేదు. ఆమె మంచం ప్రక్కనే ఓకుర్చీ వేసుకొని తెల్ల వార్లూ కునికిపాట్లు పడుతూ కూర్చున్నాడు.

తెల తెలవారుతోంది. ప్రక్కగదుల్లోంచి రోగుల దగ్గులూ, మూల్గులూ, వినిపిస్తున్నాయి. అసలు తనకి ఆసుపత్రి వాతావరణమంటేనే పడదు! కానీ ఇప్పుడు తనలో ఓవిధమైన ఆనం దం, తన జీవితంలో ఓ అతిముఖ్యమైన కార్యం జయప్రదంగా నెరవేర్చినంత సంతృప్తి, అలు ముకున్నాయి. వెంటనే మరోవిధమైన ఆలోచ నలు కూడా బుర్రలోకి దూసుకువచ్చాయి.

ఇది కొంతమంది విషయంలో చాలాముఖ్యమైన నిజం!. . . .ఒక విషయం తాలూకు మంచిని చూసి ఎంత ఆనందిస్తారో, ఆవిషయం తాలూకు జరిగిపోయిన, లేక (ఒకవేళ) జరుగబోయే చెడ్డను కూడా వూహించి అలాగే విచారిస్తారు. ఆకోవకు చెందిన వారిలో మన్మథరావొకడు.!

ఆమె అమాయకమైన వదనం చూసిన వెంటనే ఎంత ఆనందం కలిగిందో, అంత. .అంత కాకపోయినా కొంత ఓ విధమైన విచారం కూడా తనలో కలిగింది! ఇంకొక్క నిముషం ఆలస్యం అయుంటే. . . . .అమ్మో. . . . .తన జీవిత మంతా కాకటి వేళ్ళతో పెల్లగించినంతబాధ పడవలసి ఉండేదేమో!. . . .అయితే, ఈబాధ తనెందుకు పడుతున్నాడో తనకే అర్థం కాలేదు.

ఇంతలో ఆమె కొద్దిగా కళ్ళు విప్పింది!. . . ప్రదేశం అంతా క్రొత్త కావటంలో అటూ, ఇటూ చూసి—దిగ్గున లేచికూర్చుంది అతిగా ఆశ్చర్యపోతూ—

"ఆశ్చర్యపడకండి! మీకేం భయంలేదు. ఇది హాస్పిటల్. నిన్న మీరు దురదృష్ట వశాత్తూ సముద్రంలో పడిపోయారు. మెల్లిగా ఒడ్డుచేర్చి, ఇందులో చేర్చాను". . .పల్లంలోంచి పోయేబండిని హఠాత్తుగా జోరుహెచ్చినప్పుడు ఆపేందుకు ప్రయత్నం చేసినట్టుగా చెప్పాడు మన్మథరావు.

కొన్ని క్షణాలపాటు వారిద్దరూ ఒకర్నొకరు పరికిస్తూ ఉండిపోయారు.

ఏదో జ్ఞాపకం చేసుకుంటూ, ఆమెదృష్టి మరల్చటంతో మన్మథరావు తేరుకుని—'మీ పేరు ?' అడిగాడు.

ఒక క్షణం వూరుకుని, ఆమె పెదవులు కది లాయి అపురూపంగా—'శశిరేఖ'! అని మళ్ళీ తలదించుకుంది.

నర్సుని పిల్చాడు మన్మథరావు. ఆమె కాల కృత్యాలు తీర్చుకునే దాకా మరి మాట్లాడించ లేదు. తనుకూడా లేచాడు.

తరువాత మన్మథరావు సంభాషణ కదిపాడు.

"క్షమించాలి, చొరవచేసి అడుగుతున్నం దుకు! నిన్న మీరు సముద్రంలో ఎలాపడి పోయారు ?"

'కాళ్ళు కడుక్కుందామని వెళ్లేసరికి దుర దృష్టవశాత్తూ పెద్ద కెరటమొకటి లాక్కు పోయింది. మళ్ళీ, బయట పడతాననుకోలేదు. అదృష్టవశాత్తూ మీరు. . . .కొద్దిక్షణాలు వూరుకుని—'మీకేవిధంగా ధన్యవాదాలర్పిం చాలో కూడా తెలియటంలేదు.!"

అప్పుడే ఆపేశావేం అన్నట్టు ముఖం పెట్టాడు మన్మథరావు.

'ఆ, దానికేముంది లెండి! అయినా చావు బ్రతుకుల్లో ఉన్న ఒక తోటిప్రాణి బ్రతికించడం కంటే వేరే ఇంకో పుణ్యకార్యమేముంది?" వేదాంతిలా అన్నాడు మన్మథరావు. 'వండర్‌ఫుల్' అని తననితనే మనస్సులో అభినందించుకుంటూ.

'ఇకలేద్దామా ? మా అమ్మానాన్నా గోల పెట్టేస్తుంటారు ఈపాటికి ఇంటివద్ద. అన్నట్లు క్షమించాలి! ఇంతవరకూ మీపేరడగ టమే మరచాను!"

'నాపేరు మన్మథరావు!—

అతనా పేరుచెప్తున్నప్పుడు ఆపాదమస్తకం అతని మూర్తి ఓక్షణం పాటు మెరసినట్లయిం దామెకు! ఓ క్షణం రెప్పవాల్చకుండా చూసి, ఎక్కడో తను ఆపేరు విన్నట్లు జ్ఞాపకం తెచ్చు కుంటూ, గదిలోంచి బయటకు నడిచిందామె రాయంచలా! వెనకాలే నెమ్మదిగా అనుసరించాడు మన్మథరావు.

పరాకులో వరండా మెట్లుదిగుతూ ఒక మెట్టుకు బదులు రెండు మెట్లొకమారేదిగి కాస్త వెనక్కు తూలిందామె! వెంటనే పడిపోకుండా ఆమె భుజాలు పట్టుకుని ఆపాడు మన్మథరావు. ఆమె విపరీతంగా సిగ్గుపడింది.!

మెల్లిగా రోడ్డు సమీపించి టాక్సీలో వాళ్ళ యిల్లు చేరుకున్నారిద్దరూ—

శశిరేఖను చూడగానే తల్లిదండ్రులిద్దరూ ఆమెను కౌగిలించుకుని ఏడ్చారు. అసలే ఆమె గారాబుబిడ్డ! శశిరేఖ తల్లిని కావలించుకుని ఏడ్చేసింది.

తరువాత శశిరేఖ మన్మథరావుని తల్లి దండ్రు లకి పరిచయం చేసి, అతను తనని రక్షించి, ఆసు పత్రికి చేర్చడం కథయావత్తూ చెప్పింది.

ఇంతలో ఇంచుమించు తన యీడు యువ కుడే లోపలికి రేగినతలతో విచారంగా రావటం చూశాడు మన్మథరావు—అంతే! విపరీతంగా ఆశ్చర్యపోయాడు.

అతను వేణు! అతని చెల్లెలు శశిరేఖ అని సులువుగా గ్రహించాడు మన్మథరావు.

వేణు కూడా మన్మథరావుని అక్కడ చూసి ఆశ్చర్యపడ్డాడు. ఓక్షణం పాటు—

తల్లి దండ్రులు వేణుతో జరిగిన వృత్తాంతం అంతా చెప్పి, మన్మథరావుని చూపించి—ఇతనే 'శశి'ని మళ్ళా మనింటికి అప్పజెప్పాడు' అని ఇంకా చెప్పబోతున్నంతలో :

అలాగా!—అని మన్మథరావు వైపు ఏగాదిగా ఓమారు చూసి, రుసరుసా అక్కణ్ణుంచి వెళ్ళి పోయాడు వేణు లోపలికి.

అతని ప్రవర్తనేం నచ్చలేదు. తల్లిదండ్రులకి శశిరేఖ నొచ్చుకుంది!

శశిరేఖ అతన్ని వీధివరకూ సాగనంపి అడ్రసు అడిగి పుచ్చుకుని తిరిగి, లోపలికి పోయింది.

రాత్రి హోటల్లో భోజనం పూర్తిచేసి, రూము చేరుకున్నాడు మన్మథరావు. చదవటానికి పుస్తకాలు తెరిచాడు కానీ, ఒక్క అక్షరం కూడా బోధపడలేదు. 'సరే, ఇవాల్టికి వూరుకుందాం, రేపణ్ణుంచి శ్రద్ధగా చదవచ్చు'ని సమాధానం చెప్పుకుని పక్కమీద వాలాడు.

ఆలోచనలు శశిరేఖవైపు పరుగెత్తాయి.— అబ్బ.....శశిరేఖ ఎంత అందమైనది. అవకాశం పోనివ్వకుండా ఆమెతో స్నేహం వృద్ధిచేసుకోవాలి.! ఉదయం ఆమె తూలినప్పుడు తను పడిపోకుండా పట్టుకునేసరికి....అబ్బ...ఆ స్పర్శ...తన శరీర మంతటా విద్యుత్తును ప్రవహింప జేసింది. ఆ స్పర్శకే అంత అనుభూతి పొందినప్పుడు ఇక నిజంగానే!...... —— అంత చివరిదాకా ఆలోచించేసరికి నవ్వొచ్చింది మన్మథరావుకి! ఇలా ఆలోచిస్తూ, ఆలోచిస్తూ వాచీ అలారంకీకూడా ఇవ్వటం మరచి, నిద్రపోయాడు.

ఆదిమొదలు మన్మథరావూ, శశిరేఖ తరుచూ, కలుసుకుంటూండేవారు. ఒక్కొక్కప్పుడు అవ.

కోకుండా హఠాత్తుగాను (మొదట్లో), తరువాత ముందుగా వేసుకున్న ప్రోగ్రాం ప్రకారం ఏ బీచిలోనో పార్కులోనో కలుసుకోవటాలు జరుగుతుండేవి. రాను రానూ వారిద్దరి స్నేహం వృద్ధికాజొచ్చింది. క్రమంగా ఒకళ్ళను విడిచి ఇంకొకరు ఉండలేనంతటి పరిణామం ఏర్పడింది.

సాయంత్రం కాలేజీ విడిచిపెట్టగానే మన్మథరావు రూముకు పోయి, బట్టలు మార్చుకుని శశిరేఖకోసం కాచుకుకూర్చునేవాడు. ఆమె వచ్చిన తరువాత బీచికిపోయి దూరంగా ఏ జనసంచారంలేని ప్రదేశానికో పోయి ఒకరికొకరు ఎదురెదురుగా...దగ్గరగా ...కూర్చుని ఒకరి కళ్ళలోకి ఒకరుచూసుకుంటూ ఈ లోకాన్నే మరచిపోయేవారు.........

ఇప్పుడువారిద్దరిమధ్యా ఎటువంటి రహస్యాలూ లేవు. ఇద్దరూ ఎంతో ఆప్యాయంగా ఎన్నోవిషయాలు మాట్లాడకుంటారు. చీకటిపడగానే "అప్పుడే చీకటిపడిపోవాలి?!"అని విసుక్కుంటూ లేచేది శశి. ఇద్దరూ శశియింటిదరిదాపు చేరుకుని అక్కణ్ణుంచి విడవలేక విడవలేక విడిపోయే వారిద్దరు.........

ఒకరోజు మన్మథరావుని శశి వాళ్ళింటికి తీసుకవెళ్ళింది. అతను వెళ్ళగానే ఆమెతల్లిదండ్రులు చాలా మర్యాదగా ఆహ్వానించారు. ఆ సమయంలో వేణులేడింట్లో. తనస్టడీరూమ్‌లోకి తీసుకపోయి తనపుస్తకాలూ, ఫోటోలూ, రకరకాలచిత్రపటాలు చూపిస్తోంది శశి,మన్మథరావుకి. వివిధ భంగిమల్లో ఉన్న శశి ఫొటోలను తదేకంగా చూస్తున్నాడు మన్మథరావు.

ఇంతలో హఠాత్తుగా వేణువచ్చాడాగదిలోకి. కొంతసేపు ఇద్దర్నీ చూస్తూ స్తంభంలా నిలుచుండిపోయాడు. తరువాతకోపంతో వణికిపోతూ అరిచాడు.—

'శశీ, ముందతన్ని ఇంట్లోంచి వెళ్ళమను!...'' గద్దించాడు కర్కశంగా—

ఆకేకకి మన్మథరావుకూడా అదిరిపడ్డాడు. ఎక్కడో సినిమాలలో చూశాడు తను అటువంటి కోపాన్ని, కర్కశత్వాన్నీనూ....'నిజంగా వేణు విలన్ పాత్రకి సరిపోతాడు!'' అనుకుంటూ ఎవనికి శ్రమకలిగించకుండా తనే గదిలోంచి బయటకు నడిచాడు. వెళ్ళిపోతున్న అతని వేపు శశి బాధగా చూసి ఓవెట్టావుర్పు విడిచి ఊరుకుంది.

మూడునెలలు గడిచాయి. మరో మూడు నెలల్లో మన్మథరావు ఆన్యువల్ పరీక్షలు అవుతాయి. అంతటితో అతని చదువుకూడాపూర్తి అవుతుంది.

ఈ మూడుమాసాల్లోనూ రహస్యంగా మన్మథరావూ, శశిరేఖ చాలా తక్కువమార్లు కలుసుకున్నారు.ఒకరోజు ఇద్దరూ బీచిలో కలుసుకున్నారు. ఇద్దరూ ఇసుకమీదకూర్చుని కబుర్లు చెప్పుకుంటున్నారు. కొంచెంసేపైన తరువాత శశిరేఖ—'అన్నయ్య వారంరోజులనుండి జ్వరంతోబాధపడుతున్నాడు. ఇవాళ డాక్టరు రోగిని పరీక్షించి టైఫాయిడ్ అనిచెప్పారు.'' అంది బాధగా.

కొద్దిక్షణాలు మన్మథరావు నోరు తెరుచుకుని ఉండిపోయింది—అసలు నాలుగు రోజులనుంచీ నా ఎడమకన్ను అదురుతోంది శశీ! ఏమైనా, నువ్వుమాత్రం ఇల్లుకదలకుండా మీ అన్నను కనిపెట్టిఉండు. ఇటువంటి జ్వరాలు వచ్చినప్పుడు చాలా జాగ్రత్తగా ఉండాలి. నేనుకూడా జ్వరంతగ్గేలా చూడమని భగవంతుని మనస్ఫూర్తిగా ప్రార్థిస్తున్నాను.....''అని నిమీలిత నేత్రుడయ్యాడు....

అతనిలో గల నిష్కల్మషమైన మిత్ర ప్రేమకి ఆశ్చర్యపోయింది శశి. ఆమె కనుకొలకుల్లోంచి రెండు బిందువులు రాలాయి!!

తరువాత చీకటి పడగానే ఎవరిత్రోవ వాళ్ళు పట్టారు.

• • •

నెలరోజులు గడిచాయ్. ఒకరోజు శశి ఆతృతగా మన్మథరావు రూముకి వచ్చింది. ఆమె ముఖంలో విపరీతమైన బాధ, ఆందోళన వ్యక్తమవుతున్నాయ్.

'మనూ, ఒక్కసారి అన్నయ్య రమ్మన్నాడు' అంది గాభరాగా.

ఎంతగా ఆశ్చర్యపోవాలో, అంతగానూ ఆశ్చర్యపోయాడు మన్మథరావు. వెంటనే ఒకటి రెండు క్షణాలు నిజమా, కాదా, అనే సందేహంలో పడ్డాడు.

ఇంతలో శశిరేఖ — త్వర త్వరగా రామనూ, అన్నయ్య చావు బ్రతుకుల్లో ఉన్నాడు. బాధగా అని ముఖం పక్కకి త్రిప్పుకుంది!

బాంబు పేలినట్లదిరిపడ్డాడు మన్మథరావు. తక్షణం ఆమె వెంట బయలుదేరాడు.

ఇల్లంతా నిశ్శబ్దంగా ఉంది. శశి తల్లిదండ్రులు వేణు మంచం దగ్గర కూర్చొని ఉన్నారు. తల్లి కళ్ళు ఏడుపుతో వాచిపోయి ఉన్నాయ్. మన్మథరావు వేణు మంచం దగ్గరికి పోయి చేతిని నిమురుతూ ఆప్యాయంగా పలకరించాడు.

ఒకసారి అతని కళ్ళలోకి నిశ్చలంగా చూసి వేణు మొదలుపెట్టాడు. — "మనూ, నన్ను క్షమిస్తావా? నువ్వెంతమైన సహృదయాన్నెంతగానో క్షోభ పెట్టిన పాపాత్ముణ్ణి నేను...అందుకే కాబోలు — భగవంతుడు నాకీ విధంగా శిక్ష విధించాడు.

ఛ! అవేం మాటలు వేణూ, ఆమాత్రం దానికింత బాధపడాలా.....మన్మథరావు గొంతు జీర పడింది.....

కొన్ని క్షణాల అనంతరం శశివైపూ మన్మథరావువైపూ వోమారు చూచి, చిరునవ్వుతో —మీ యిద్దరి సంగతి నాకు తెలుసు! ఇప్పుడు నేనెంతగానో గర్విస్తున్నాను. చెల్లాయి నీదే సుమా, ఎల్లా చూసుకుంటావో మరి!......అని వాళ్ళిద్దరి చేతులూ కలిపి, తన గుండెలమీద ఉంచుకుంటూ — 'తుది ఘడియల్లోనైనా భగవంతుడు నాకళ్ళు తెరిపించినందుకు చాలా సంతోషిస్తున్నాను.....ఇక నేను నిశ్చింతగా వెళ్ళిపోగలను.........

ఆయాసం ఎక్కువయింది. దాంతో గొంతులోంచి ఒక విధమైన గురు...గురు...చప్పుడు ప్రారంభమయింది. రానురాను అది ఎక్కువై మరీ ఉధృతం కాసాగింది! కొద్దిసేపటికి తగ్గుముఖం పట్టి ఆగిపోయింది.....

'ఇక వేణులేడు' అని రూఢి అయిన వెంటనే అంతా గొల్లుమన్నారు......

• • •

ఆమరుసటి సంవత్సరం మన్మథరావు అగ్రికల్చర్ డిమాన్స్ట్రేటరుగా విశాఖపట్నం వచ్చాడు. మరో ఆరు నెలలకు అతనికి శశితో వివాహమయింది!

• • •

'ఇంకా అలాగే కూర్చున్నారా?' లేవండి — ఆఫీసుకి టైమైపోతూంది!'' అని శశి పిలవటంతోటే ఉలిక్కిపడి, చెమ్మగిల్లిన కళ్ళు తుడుచుకుంటూ లేచాడు మన్మథరావు.

★

భార్య : ఏమండీ! మీ వ్రేలిన వుంగరం వుండాలి. ఏమైంది?
భర్త : ఆడే పనిగా పీడిస్తూంటే ఒక అప్పుక్రింద జమకట్టాను
(మరునాడు ఆమె సిటీబస్సులో వెళుతూండగా తనకి ఎదురుగ్గా కూర్చొన్న ఇంకో యువతి వ్రేలికి ఆ వుంగరం వుండటాన్ని చూసి ఆమె ఆశ్చర్యచకితురాలైంది. ఇంటికి రాగానే భర్తను నిలవేసి అడిగింది.)
భార్య : మీరు నాకు అబద్ధాలు చెప్పి నన్ను మోసగిస్తారా? ఇంతకు క్రితమే మీ ఉంగరాన్ని ఒక యువతి వ్రేలిన చూశాను. సిటీ బస్సులో.
భర్త: నేనేం అబద్ధం చెప్పలేదే! ఆ యువతికి పాతబాకీ క్రింద ఆ ఉంగరం యిచ్చాను. అందులో మోసం ఏముంది?

"నాగేష్"